# ఆనాడు గన్ నేడు నాగలి జనజీవన ప్రవంతిలో మాజీ మహిళా మావోయిస్టు ప్రస్థానం

- మొన్నటి వరకు అడవుల్లో
- తుపాకీ చేతబట్టి విప్లవ బాటలో నడిచిన ఒక మాజీ మావోయిస్టు పోడియం లక్ష్మి 47





ఆదాబ్ సైబరాబాద్, ములుగు జిల్లా:నేడు నాగలి పట్టి అన్నదాతగా మారింది. శత్రువుల గుండెల్లో నిద్రపోయిన ఆ చేతులే, ఇప్పుడు నేలను దున్నుతూ ప్రశాంత జీవనం సాగిస్తు న్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాళ్లాపురం గ్రామానికి చెందిన మాజీ మహిళా మావోయిస్టు పోడియం లక్ష్మి కథనమిదిఎనిమిదేళ్ల సాయుధ పోరాటం ?పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారికి న్యాయం చేయాలనే ఆశయంతో లక్ష్మి ఎనిమిదేళ్ల క్రితం ఇల్లాలు విడిచి విప్లవ బాట పట్టింది. భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజనల్ కమిటీ సభ్యురాలిగా ఆమె పార్టీలో అత్యంత చురుగ్గా పనిచేసింది. ఎన్నో సాయుధ పోరాటాల్లో పాల్గొంది. అయితే, వివాహమైన రెండేళ్లకే కర్రెగుట్టల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె భర్త ప్రాణాలు కోల్పోవడంతో లక్ష్మి జీవితంలో తీవ్ర విషాదం నిండింది.

అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి

మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, సాయుధ పోరాటాన్ని విడనాడాలని నిర్ణయించుకున్న లక్ష్మి, తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయింది. అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసిన ఆమె, గతాన్ని మర్చిపోయి కొత్త జీవితాన్ని ప్రారంభించింది. ఒకప్పుడు ఏకే-47 పట్టిన చేతులతోనే ఇప్పుడు భుజాన నాగలి మోస్తూ, పోడు వ్యవసాయం చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది. అటవీ ఉత్పత్తులను సేకరిస్తూ, శ్రమనే నమ్ముకుని జీవ నం సాగిస్తోంది న్యాయం కోసం నాడు తుపాకీ పట్టాను. కానీ ఇప్పుడు ఆయుధాలు విడిచిపెట్టి, ప్రశాంతంగా బతకాలని నిర్ణయి ంచుకున్నాను. నేలను నమ్ముకుని వ్యవసాయం చేసుకుం టున్నానుపోడియం లక్ష్మి, మాజీ మావోయిస్టుప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి ప్రస్తుతం పోడు వ్యవసాయం చేసుకు ంటూ జీవిస్తున్న లక్ష్మి, తనకు ప్రశాంతమైన భవిష్యత్తును ప్రసాది ంచాలని అధికారులను వేడుకుంటోంది. ప్రభుత్వం తనకు ప్రకటి ంచిన రూ. 4 లక్షల లొంగుబాటు రివార్డును అందజే యా లని, అలాగే నివసించడానికి ఒక ఇందిరమ్మ ఇల్లు కేటా యిం చాలని ఆమె కోరుతోంది. ప్రభుత్వం నుంచి ఈసాయం అందితే తన కుటుంబ సభ్యులతో కలిసి మరింత గౌరవప్రదంగా, ప్రశా ంతంగా జీవించగలనని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. మానసిక ప్రశాంతత కోసం లొంగిపోయి, శ్రమజీవులుగా మారుతున్న ఇలాంటి వారిని ప్రభుత్వం మరియు సమాజం ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను


# 7 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్

- ఆసక్తికల అభ్యర్థులకు
- ఉచిత కోచింగ్, వసతులు కల్పిస్తామన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్



ఆదాబ్ సైబరాబాద్, ములుగు జిల్లా: :తెలంగాణలో పోలీసు, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖల్లో సుమారు 7,000 ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ పోలీసు రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ తెలిపారు. అర్హులైన అధ్యాపకులు, ఫిజికల్ ట్రైనర్లతో ఉచిత వసతి, తరగతులు, శారీరక శిక్షణ అంది ంచనున్నట్లు పేర్కొన్నారు. పేద, గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతీ యువకులు, మ హిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వి ని యో గం చేసుకోవాలని, ఆసక్తి గల వారు సమీప పో లీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసు కోవాలని సూచించారు. కోచింగ్ ప్రారంభ తేదీ, వేదిక తదితర వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# రోజూ చూయింగ్ గమ్‌లను అదే పనిగా నములుతున్నారా.. అయితే జాగ్రత్త..



ముఖం సన్నగా కనిపించాలన్నా, దవడ ఆకృతి (జాలైన్) స్పష్టంగా రావాలన్నా చూయింగ్ గమ్‌ను ఎక్కువసేపు నమలడం ఉపయోగపడుతుందనే అభిప్రాయం యువతలో బలంగా ఉంది. దీంతో చాలామంది రోజూ గంటల తరబడి చూయింగ్ గమ్ నమలడం అలవాటుగా మార్చుకుంటున్నారు. అయితే ఇది ముఖాన్ని సన్నగా చేయకపోగా, దవడ కీళ్లపై అనవసర ఒత్తిడి పెంచి పలు ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దవడను పుర్రెతో కలిపే కీళ్లను టెంపరోమ్యాండిబ్యులర్ జాయింట్ అంటారు. చెవులకు ముందు భాగంలో ఉండే ఈ కీళ్లు నమలడం, మాట్లాడడం, నోరు తెరవడం-మూయడం వంటి ప్రతి కదలికలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. అప్పుడప్పుడు చూయింగ్ గమ్ నమలడం వల్ల సాధారణంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ గంటల తరబడి నిరంతరం నమలడం వల్ల ఈ కీళ్లపై పదేపదే ఒత్తిడి పడుతుంది. దవడ కండరాలపై ఒత్తిడి..చూయింగ్ గమ్‌ను ఎక్కువసేపు నమలడం వల్ల దవడ కండరాలు అధికంగా పనిచేయాల్సి వస్తుంది. దీంతో క్రమంగా దవడ కీళ్లలో ఒత్తిడి పెరిగి కండరాలు అలసిపోవడం, కీళ్ల పనితీరు దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక దవడ సమస్యలు తలెత్తుతాయి. దవడ కీళ్లపై అధిక ఒత్తిడి పడటం వల్ల కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. నోరు తెరిచినప్పుడు లేదా మూసినప్పుడు దవడ వద్ద క్లిక్ అనే శబ్దం వినిపించడం, దవడ బిగుసుకుపోవడం, చెవుల పక్కన లేదా కణతల వద్ద తలనొప్పి రావడం, ఆహారం నమిలేటప్పుడు నొప్పి అనిపించడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ముఖంలోని కొవ్వు కరుగుతుందా..

చూయింగ్ గమ్ ను నమలడం వల్ల ముఖంలోని కొవ్వు కరిగి ముఖం సన్నగా మారుతుందనే అభిప్రాయానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఇది దవడ కండరాలను కొంతవరకు బలపరుస్తుంది. కానీ శరీరంలోని ఒకే భాగంలో కొవ్వును కరిగించడం సాధ్యం కాదు. కొవ్వు తగ్గడం మొత్తం శరీర బరువు తగ్గుదలతో సంబంధం ఉన్న ప్రక్రియ. కాబట్టి చూయింగ్ గమ్‌ను ముఖానికి వ్యాయామంగా భావించడం సరైనది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దవడ కీళ్లు కూడా శరీరంలోని ఇతర కీళ్ల మాదిరిగానే పరిమితంగా ఉపయోగించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాయి. అవసరానికి మించి నిరంతరం ఒత్తిడి పెడితే సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందువల్ల అప్పుడప్పుడు చూయింగ్ గమ్ నమలడం సాధారణంగా హానికరం కాకపోయినా, అలవాటుగా గంటల తరబడి నమలడం మాత్రం మంచిది సూచిస్తున్నారు.

# బంగ్లాదేశ్ తరహా అక్రమచొరబాటు దారలు ములుగు జిల్లా అడవుల్లో తిష్ట వేశారు

- విచారణ సక్రమంగా జరిపించాలి
- ఛత్తీస్ ఘడ్ వాసుల ఓట్లను తొలగించాలి




ఆదాబ్ సైబరాబాద్,ములుగు జిల్లా :ములుగు జిల్లాలో ఛత్తీస్ ఘడ్ వాసులను ఇక్కడి పాలకుల ప్రమేయంతో అక్రమ చొరబాట్లు జరిగాయి ఇక్కడ నిలువ నీడలేని ఆదివాసీ తెగలు ఎన్నో ఉన్నాయి .గోత్తి కోయల వలన అడవులు నాశనమైనాయి స్థానిక గిరిజన గిరిజ నేతర ప్రజలకు చిపుర పుల్ల కూడా దొరక లేని పరిస్థితి రావడం బాధాకరం అడవి జంతువులు అడవి ఉత్పత్తులు కనుమార్గైనాయి ఆదివాసీలు జీవనోపాధి కొల్పోయి నారు వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది వందల ఎకరాల భూములలో గోత్తి కోయలను దింపి పాలకులు బినామీలుగా మార్చుకున్నారు రైతు బంధు పొందుచున్నారు దీనిపై జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓ సమగ్ర దర్యాప్తు జరిపించాలి అక్రమ వలస దారులైనా గోత్తి కోయల ఓట్లు తొలగించి వారిని తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపించాలి జిల్లా కలెక్టర్ విచారణ సక్రమంగా జరిపించాలని పాలకుల ఒత్తిడికి అధికారులు లొంగి పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అని టిడిపి పార్టీ ములుగు జిల్లా నాయకులు దేవా నాయక్ విచారణ చేస్తున్న అధికారులను కోరారు

# హై-ఫంక్షనింగ్ డిప్రెషన్ అంటే ఏమిటి.. దీని లక్షణాలు ఎలా ఉంటాయి..


డిప్రెషన్ అంటే చాలా మందికి వెంటనే మంచం మీద నుంచి లేవలేకపోవడం, పనులు చేయలేకపోవడం లేదా అందరితో దూరంగా ఉండడం వంటి లక్షణాలే గుర్తుకు వస్తాయి. అయితే ప్రతి డిప్రెషన్ ఒకేలా కనిపించదు. కొందరు ఉద్యోగంలో అద్భుతంగా పనిచేస్తూ, కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, స్నేహితులతో నవ్వుతూ కనిపించినా, లోలోపల తీవ్రమైన మానసిక వేదన, భావోద్వేగ శూన్యతతో పోరాడుతూ ఉంటారు. ఈ పరిస్థితిని సాధారణంగా హై-ఫంక్షనింగ్ డిప్రెషన్ అని పిలుస్తారు. ఇది అధికారిక వైద్య నిర్ధారణ (క్లినికల్ డయాగ్నోసిస్) కాకపోయినా, రోజువారీ పనులన్నీ సక్రమంగా చేస్తూనే డిప్రెషన్ లక్షణాలతో బాధపడే పరిస్థితిని వివరించడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. బయటకు చూస్తే ఆ వ్యక్తి విజయవంతంగా, ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తారు. కానీ లోలోపల నిరంతర నిరాశ, మానసిక అలసట, భావోద్వేగ శూన్యత వెంటాడుతూనే ఉంటుంది. ఈ పరిస్థితిని గుర్తించడం చాలా కష్టమని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటి వారు తమ బాధను బయటకు తెలియనివ్వకుండా దాచిపెట్టడంలో నైపుణ్యం కలిగి ఉంటారు. అందువల్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులు కూడా వారు ఎదుర్కొంటున్న మానసిక పోరాటాన్ని గుర్తించలేరు.

ఎప్పుడూ బిజీగా ఉంటారు..హై-ఫంక్షనింగ్ డిప్రెషన్‌లో ఉన్నవారు తమ బాధను మరచిపోవడానికి ఎప్పుడూ ఏదో ఒక



పనిలో బిజీగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. పని, లక్ష్యాలు, బాధ్యతలతో తమ భావోద్వేగాలను అణచిపెట్టే ప్రయత్నం చేస్తారు. అయినప్పటికీ మనసులోని శూన్యత, నిరాశ, అలసట మాత్రం అలాగే కొనసాగుతుంటాయి. ఈ పరిస్థితి ఎక్కువకాలం కొనసాగితే నిద్ర సమస్యలు, ఏకాగ్రత లోపించడం, సామాజిక సంబంధాలు దెబ్బతినడం, హార్మోన్ల అసమతుల్యత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అలాగే ఆందోళన (యాంగ్జైటీ), బర్నౌట్, మత్తు పదార్థాలపై ఆధారపడటం, తీవ్రమైన మానసిక కుంగుబాటు, ఆత్మహాని ఆలోచనలు లేదా ఆత్మహత్య ప్రమాదం కూడా పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హై-ఫంక్షనింగ్ డిప్రెషన్‌ను గుర్తించడంలో కొన్ని సంకేతాలు ఉపయోగపడతాయి. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ ఎప్పుడూ అలసటగా అనిపించడం, భావోద్వేగంగా ఖాళీగా లేదా మొద్దుబారినట్లు అనిపించడం, ఒకప్పుడు ఇష్టంగా చేసిన పనుల్లో ఆసక్తి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే భావాలను అణచిపెట్టేందుకు ఎప్పుడూ పనుల్లోనే మునిగిపోవడం, చిన్న విషయాలకే చిరాకు లేదా అసహనం చూపించడం, బయటకు విజయవంతంగా కనిపించినా లోలోపల ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం కూడా ఈ పరిస్థితికి సంకేతాలుగా భావించవచ్చు.ఎల్లప్పుడూ స్వీయ విమర్శ..ఆహారం లేదా నిద్ర అలవాట్లలో మార్పులు రావడం, నిజమైన ఆనందాన్ని అనుభవించలేకపోవడం, స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఉన్నప్పటికీ ఒంటరితనంగా అనిపించడం వంటి మార్పులు కూడా గమనించాల్సినవే. కొందరిలో తమను తాము ఎక్కువగా విమర్శించుకోవడం, అనవసరమైన అపరాధ భావన కలిగి ఉండటం, లోపల బాధ ఉన్నప్పటికీ బయటకు ఎప్పుడూ నవ్వుతూ కనిపించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. మానసిక ఆరోగ్య సమస్యలు ఎప్పుడూ బయటకు స్పష్టంగా కనిపించవని నిపుణులు గుర్తుచేస్తున్నారు. అందుకే ఎప్పుడూ ఉత్సాహంగా, విజయవంతంగా కనిపించే వ్యక్తులు కూడా లోలోపల తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడే అవకాశం ఉందని గుర్తించాలి. అలాంటి లక్షణాలు ఎక్కువకాలం కొనసాగితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడడం, అవసరమైతే మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# మలవిసర్జన సమస్య ఉన్నవారికి పనికొచ్చే ఉపయోగకరమైన చిట్కాలు ఇవి.. ఏం చేయాలంటే..



మల విసర్జన సక్రమంగా జరగడం మంచి జీర్ణ ఆరోగ్యానికి ముఖ్యమైన సంకేతంగా భావిస్తారు. అయితే ఒత్తిడి, తక్కువ ఫైబర్ ఆహారం, నీరు తక్కువగా తాగడం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామందిలో మలబద్ధకం సమస్య కనిపిస్తోంది. ఇలాంటి సందర్భాల్లో కొన్ని సహజ పానీయాలు పేగుల కదలికలను ప్రేరేపించి మల విసర్జనను సులభతరం చేయడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చియా ఫ్రెస్కా పేగుల ఆరోగ్యానికి ఉపయోగకరమైన సహజ పానీయంగా పరిగణిస్తారు. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ చియా గింజలు, కొన్ని కీరదోసకాయ ముక్కలు, పుదీనా ఆకులు వేసి 10 నుంచి 15 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే పేగుల కదలికల ను ఉత్తేజపరిచి మల విసర్జనకు తోడ్పడుతుంది. చియా గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరు గుపరస్తుంది.పండ్లు, హెర్బల్ టీ..ప్రూన్స్, పియర్, యాపిల్ వంటి పండ్లలో సహజంగా ఉండే సార్బిటాల్ అనే చక్కెర ఆల్కహాల్ మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయ పడతుంది. ఈ పండ్లతో తయారుచేసిన తాజా రసాలను చక్కెర కలపకుండా తాగితే పేగుల్లో నీటి శాతం పెరిగి మలం మెత్తబడేందుకు సహాయపడుతుంది. వెచ్చని హెర్బల్ టీ కూడా మల విసర్జనను ప్రేరేపించే పానీయాల్లో ఒకటి. గోరువెచ్చని ద్రవాలు పేగుల కదలికలను ఉత్తేజపరుస్తాయి. ముఖ్యంగా సెన్నా కలిగిన హెర్బల్ టీ స్వల్పకాలిక మలబద్ధకంలో ఉపయోగపడుతుంది. అయితే సెన్నాను ఎక్కువకాలం నిరంతరం ఉపయోగించకుండా వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవడం మంచిది. కెఫిర్ అనే పులియబెట్టిన పాల పానీయంలో ప్రోబయెటిక్స్ సమృద్ధిగా ఉంటాయి. దీనిని బెర్రీ పండ్లతో కలిపి స్మూతీగా తయారుచేసి, అందులో ఒక స్పూన్ ఇసబ్‌గోల్ అవిసె గింజలు లేదా హెంప్ గింజలు కలిపితే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు తోడ్పడి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.కెఫీన్..కెఫిన్ ఉన్న పానీయాలు కూడా కొందరిలో మల విసర్జనకు సహాయపడతాయి. బ్లాక్ కాఫీ లేదా గ్రీన్ టీ తాగినప్పుడు గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్ ఉత్తేజితమై పేగుల కదలికలు పెరుగుతాయి. దీంతో మల విసర్జన సులబంగా జరగడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ పానీయాలు తాత్కాలికంగా ఉపశమనం ఇవ్వగలిగినా, మలబద్ధకాన్ని పూర్తిగా నివారించాలంటే ప్రతిరోజూ తగినంత నీరు తాగడం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, కూడా ఎంతో అవసరం.

# నరాల బలహీనత ం రక్తహీనత ం షుగర్ ం బీపీ కంట్రోల్‌కు ఇంటి చిట్కా, అదే మన పెరట్లో దొరికే మునగాకు!



నేటి ఆధునిక కాలంలో యాంటీబయోటిక్స్, విటమిన్ టాబ్లెట్ల కోసం మెడికల్ షాపుల చుట్టూ తిరిగే మనం మన పెరట్లో దాగున్న అమృతాన్ని గమనించడం లేదు. అదే సూపర్ ఫుడ్ అని పిలిచే మునగాకు. ఇది నరాల బలహీనతతో సతమతమవుతూ, శరీరం నిత్యం అలసటగా అనిపిస్తుంటే దానికి కారణం శరీరంలో పోషకాల లోపమే. అయితే ఈ సమస్యకు ఖరీదైన మందులు అవసరం లేదు. గుప్పెడు మునగాకు చాలు. ఇందులో ఉండే పోషకాలు నరాలకు రీఛార్జ్‌లా పనిచేసి శరీరానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తాయి.మన ఇంటి పెరట్లో కనిపించే చెట్టు మునగ చెట్టు. అయితే మనం పెద్దగా పట్టించుకోని ఈ మునగాకులో ప్రకృతి దాచిన అద్భుతమైన రహస్యం ఉంది. ఈ రోజుల్లో జీవనశైలి, ఒత్తిడి వల్ల వయసుతో సంబంధం లేకుండా చాలా మందని వేధిస్తున్న సమస్య నరాల బలహీనత.చేతులు వణకడం, కాళ్లు తిమ్మిర్లు రావడం, కాస్త నడవగానే అలసిపోవడం వంటి సమస్యలతో బాధపడేవారికి, అనేక అనారోగ్య సమస్యలకు మునగాకు గొప్ప ఔషధంలా పనిచేస్తుందని ×జీమీా అధ్యయనం పేర్కొంది. పాలు, క్యారెట్లు, నారింజ పండ్ల కంటే అనేక రెట్లు ఎక్కువ పోషకాలు ఉండే ఈ మునగాకును ఆయుర్వేదంలో సూపర్‌ఫుడ్ అంటారు.?నరాల బలహీనత ఉన్న వారికి మునగాకు సంజీవని లాంటిది. ఆయుర్వేదంలో మునగాకునే అద్భుతమైన ఔషధంగా భావిస్తారు. కేవలం నరాల బలానికి మాత్రమే కాకుండా మొత్తం శరీర ఆరోగ్యానికి ఇది ఒక సూపర్ ఫుడ్‌లా పనిచేస్తుంది. నరాల పనితీరును సజావుగా సాగడానికి, మెదడు నుంచి శరీరీ భాగాలకు సంకేతాలు సరిగా అందడానికి విటమిన్ బీ చాలా అవసరం.మునగాకులో విటమిన్ బీ (బీ1, బీ6, బీ12) పుష్కలంగా ఉంటుంది. నరాలు, కండరాల మధ్య సమన్వయం దెబ్బతిన్నప్పుడు చేతులు, కాళ్లు వణకడం లేదా తిమ్మిర్లు రావడం జరుగుతుంది.

మునగాకులోని మెగ్నీషియం నరాలను ప్రశాంతం పరిచి ఈ సమస్యలను తగ్గిస్తుంది. అలాగే మునగాకులో ఉండే క్వెర్సిటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు నరాల కణాలు దెబ్బతినకుండా కాపాడుతాయి.

మునగాకులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మునగాకును క్రమం తప్పకుండా తీసుకోవడం సమస్య త్వరగా తగ్గుతుంది.

